క్లుప్తంగా

వ్యవసాయ రంగానికి పెద్దపీట

సత్తుపల్లిరూరల్: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం మండలంలోని గంగారంలోని సొసైటీ ఆధ్వర్యంలో రూ.18.50 లక్షలతో నిర్మించిన ఫార్మర్స్ అగ్రి అవుట్లెట్స్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, తుంబూరు కృష్ణారెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, కాలసాని గజేంద్రరావు, వాసుదేవరావు, రాచమళ్ల కృష్ణమూర్తి, యామాల ముత్యాలరావు, ఉకే చలమరావు, నన్నేఖాన్, వేంపాటి చంద్రం, భీమిరెడ్డి వాణి, కొప్పుల ప్రవీణ్, దొడ్డా వెంకటేశ్వరరావు, మందలపు కిషోర్, సాధు నిర్మల, రాంబాబు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

పెనుబల్లి : సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా 0–18 సంవత్సరాలు వయస్సు గల పిల్లలకు ఉచితంగా ఫిజియోథెరపీ సేవలను అందిస్తున్నట్లు ఎంఈఓ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి సోమవారం మండలలోని విద్యాశాఖ కార్యాలయంలో భవిత కేంద్రంలో నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు మాగంటి ప్రభాకర్‌రావు, ఐఈఆర్పి మంజుల, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల పరిశీలన

ముదిగొండ: ముదిగొండలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గుట్ట దేవాలయ భూమిని సోమవారం దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీకాంతారావు, అసిస్టెంట్ కమిషనర్ కె.సులోచనలు పరిశీలించారు. భూముల రికార్డులను పరిశీలించారు. అధికారులను, పూజారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సునీత, ఈఓలు నారాయణచార్యులు, నరసింహారావు, పూజారులు కిషోరాచార్యులు, రమేష్‌శర్మ లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సత్తుపల్లిటౌన్: కారు ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన సత్తుపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. దమ్మపేట మండలం సుధాపల్లికి చెందిన విద్యార్థి రాజు నడుచుకుంటూ వెళ్తుండగా పట్టణంలోని పాతసెంటర్‌లో అతనిపైకి కారు దూసుకొచ్చింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కావటంతో స్థానికులు సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రి తరలించగా చికిత్స పొందుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ముదిగొండ: మండలంలోని గంధసిరి మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం మైనింగ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు.

ఇద్దరిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని నేరేడ గ్రామానికి చెందిన బత్తుల శంకర్ ఇంటి స్థలంలో ఉన్న ఇసుక, కంకరను కోమట్లగూడెంలో ఉన్న మరో ఇంటికి తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో తన అన్న బత్తుల శివయ్య, వదిన రాజేశ్వరిలు తీసుకెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో తమ్ముడు శంకర్‌కు గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు సోమవారం ఎస్సై రాజేందర్ శివయ్య, రాజేశ్వరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధాశ్రమానికి వితరణ

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమానికి దొడ్డ విజయ్, శ్వేత దంపతుల కుమారుడు కనిష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకోని సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.10 వేలు విలువ చేసే ప్లాస్టిక్ డైనింగ్ టేబుల్స్, రూ.2 వేలు విలువ గల భోజనం ప్లేట్లను బహుకరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు పెనుగొండ ఉపేందర్, చింతపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, దొడ్డా సుధాకర్, దొడ్డా కస్తూరి, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

సత్తుపల్లికి అసోం బీజేపీ ఎమ్మెల్యే రామకృష్ణగోష్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి నియోజకవర్గంలో వారంరోజుల పాటు బీజేపీ పార్టీ స్థితిగతులను పరిశీలించేందుకు ఎమ్మెల్యే ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా అసోం రాష్ట్ర ఎమ్మెల్యే రామకృష్ణగోష్ సత్తుపల్లికి రానున్నారు. హైద్రాబాద్ చేరుకున్న రామకృష్ణగోష్‌ను సోమవారం బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు సత్కరించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కావాల్సిన సలహాలు, సూచనలు చేస్తారు. ప్రతి మండలంలో బూత్‌స్థాయి సమావేశాలు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు, ప్రముఖులతో సమావేశాలు నిర్వహిస్తారు.

గొర్రెల పంపిణీ జాడేది.?

- ఏడాది దాటినా కానరాని వైనం
- పత్తాలేని 561 యూనిట్లు..
- డాక్టర్లు లేక అందని పశువైద్యం
- ఆవేదనలో పెంపకందారులు


ఎర్రుపాలెంలోని పశువైద్యశాల


గొర్రెల సమూహం

ఎర్రుపాలెం: గొల్ల, కురుమల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ మండలంలో గత ఏడాదికి పైగా అమలుకు నోచుకోవడం లేదు. దీంతో పెంపకందారులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018 ఎన్నికల ముందు మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 1,149 యూనిట్లు గొర్రెలను పంపిణీకి శ్రీకారం చుట్టింది. మొదటి విడతలో 588 యూనిట్లను పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 566 యూనిట్లు పంపిణీ చేయగా.. మిగిలిన 22 యూనిట్లను నేటి వరకు లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. అదిలా ఉండగా.. రెండోవ విడతలో 561 యూనిట్ల మంజూరీకి గానూ గత సంవత్సరం ఆగస్టులో ప్రభుత్వానికి డీడీల రూపంలో చెల్లించారు. ఒక్కో యూనిట్(20 గొర్రెలు, ఒక గొర్రెపోతు) రూ.43,750ల చొప్పున మొత్తం రూ.2.45 కోట్ల మేరకు ప్రభుత్వానికి చెల్లించారు. ఏడాది దాటినప్పటికీ గొర్రెల యూనిట్లను పశువైద్య శాఖాధికారులు గ్రౌండింగ్ పూర్తి చేయలేదు. దీంతో గొర్రెల యూనిట్ల కోసం అర్హులైన పెంపకందారులు గొర్రెలు రాక, ఇటు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నారు.

భర్తీకి నోచుకోని డాక్టర్ పోస్టులు..

మండలంలోని అన్ని గ్రామాల్లో 20వేల గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు 33వేల వరకు ఉన్నాయి. మూగజీవాలకు సిబ్బంది కొరతతో మెరుగైన వైద్యం అందడం లేదు. మండలంలోని బనిగండ్లపాడు, ఎర్రుపాలెం, తక్కెళ్లపాడు గ్రామాల్లో మూడు పశువైద్యశాలలు, లక్ష్మీపురం, రేమిడిచర్ల, జమలాపురం గ్రామాల్లో మూడు సబ్‌సెంటర్లున్నాయి. పశువైద్యశాలలు మూడింటికీ ఎర్రుపాలెం పశువైద్యశాలకు చెందిన ఒక్కరే కాంట్రాక్ట్ డాక్టరున్నారు. ఈయనే మిగిలిన రెండు వైద్యశాలలకు ఇన్‌చార్జ్‌గా ఉంటున్నారు. ఈ డాక్టర్ కాంట్రాక్ట్ కాలపరిమితి కూడా పూర్తయింది. రెన్యువల్ కూడా కాలేదు. డాక్టర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో నాణ్యమైన పశువైద్యం అందడం లేదు. ఇక సబ్‌సెంటర్లల్లో కూడా సిబ్బంది కొరత ఉంది. వెటర్నరీ అసిస్టెంట్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, అటెండర్ పోస్టులు భర్తీకి నోచుకోక ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

అప్పులు తెచ్చి డీడీలు కట్టాం..



ప్రభుత్వం గొర్రెలు ఇస్తామని చెబితే ఆశతో ఏడాది క్రితం అప్పులు తెచ్చి ఒక్కొక్క యూనిట్‌కి రూ.43,750లు డీడీలు చెల్లించాం. నేటికి గొర్రెలు పంపిణీకి నోచుకోలేదు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ సమస్య పరిష్కరించడం లేదు. దీనికి తోడు ఆస్పత్రుల్లో డాక్టర్లు లేకపోవడంతో ముగజీవాలకు సరైన వైద్యం అందడం లేదు.

– భట్టా సింహాద్రి, గొర్రెల పెంపకందారుడు, తెల్లపాలెం

గ్రౌండింగ్ చేస్తున్నాం..



మండలానికి 24 యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు చర్యలు తీసుకున్నాం. నిధులు రాగానే ఎంపిక చేసిన 24 యూనిట్ల గొర్రెలు వస్తాయి. మూడు పశు వైద్యశాలలకు ఒక్క డాక్టర్ పోస్టు మాత్రమే ఉంది. మరో రెండు వైద్యశాలలకు డాక్టర్ల పోస్టులను భర్తీ చేయకపోవడం కొంత ఇబ్బందిగా ఉన్న మాట వాస్తవమే. సమస్యను ఉన్నతాధికారులకు నివేదించాం.

– డాక్టర్ వంశీ, పశు వైద్యాధికారి, ఎర్రుపాలెం

తల్లిదండ్రుల బాగోగుల బాధ్యత వారసులదే


మాట్లాడుతున్న న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి

మధిర: వయోవృద్ధుల, తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి వారసులదేనని మధిర జూనియర్ సివిల్ జడ్జి టి కార్తీక్ రెడ్డి అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సోమవారం మధిర విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జడ్జి పాల్గొని మాట్లాడారు. ఆస్తులు పిల్లల పేరుతో రాసేటప్పుడు తమ పోషణ బాధ్యత వహిస్తేనే పిల్లలకు ఆస్తిపై హక్కు ఉంటుందనే నిబంధన తప్పక విధించాలన్నారు. అలా రాయకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ సీనియర్ సిటిజన్ కాన్ఫడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వయోవృద్ధుల, తల్లిదండ్రుల సంరక్షణ చట్టం 2007ను సెక్షన్ల వారీగా వివరించారు. కార్యక్రమంలో మధిర మండల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, అబ్రహం, ఇరుకుళ్ల లక్ష్మి నరసింహారావు, సముద్రాల లక్ష్మిపతిరావు, ప్రభాకర్, కుంచం కృష్ణారావు, కోట వెంకట్, పెన్షనర్లు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ


మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) తెలంగాణ రాష్ట్ర 16వ మహాసభలకు సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఏఐయూటీసీ సత్తుపల్లి ఫిట్ కార్యదర్శి గోదా నర్సింహారావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జేవీఆర్ ఓసీ మైన్‌లో సోమవారం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధన కోసం, కార్మిక వ్యతిరేక విధానాలను అవలభిస్తుందన్న ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు జాతీయ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి హాజరు అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పి.సూర్య ప్రకాష్, బి.శేఖర్, మధుకుమార్, బి.సుధాకర్, పి.రవి, రంగాచారి, రాజశేఖర్, కొండలు, అన్నారి, శ్రీను, యాదవ్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ యోగీశ్వరరావు

సత్తుపల్లిరూరల్: ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ యోగీశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఐకేపీ ఏపీఎం సుబ్బారావు, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణయ్య, నరేందర్, ఈఓ డ్వాక్రా రత్నకుమారి, పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి..

ఎర్రుపాలెం: ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలని తహసీల్దార్ ఉషాశారద అన్నారు. సోమవారం మండలంలోని తహసీల్‌లో అన్ని రాజకీయ పక్షాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 21 ఎలక్టోరోల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్, ఈ నెల 21నుంచి సెప్టెంబర్ 19 వరకు క్లయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరణ, అక్టోబర్ 1న డేటా బేస్ ప్రచురణ, 4న ఓటర్ల తుది జాబితా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, జనసేన, మండల కమిటీల అధ్యక్షులు పంబి సాంబశివరావు, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మిర్యాల నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు పుప్పాళ్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గ్లాసులు వితరణ

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన కొదుమూరు రాఘవేంద్రరావు, సునీత దంపతులు పాఠశాలలోని 200 మంది బాల బాలికలు నిత్యం రాగి జావ తాగేందుకు గాను గ్లాసులు, స్పూన్‌లు వితరణ చేశారు. వీటిని సోమవారం సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.కృష్ణయ్య, ఎస్ఎంసీ సభ్యులు పరికపల్లి అంజయ్య, తేళ్లూరి వెంకటేశ్వర్లు, ఖైరం బాల రాజు, చుక్కమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడేపల్లిలో భూమిపూజ

ముదిగొండ: మండలంలోని మేడేపల్లిలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ పూజను ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ సామినేని రమేష్, జూలకంటి సంజీవరెడ్డిలతో కలిసి గ్రామస్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

24న పాతవస్తువుల వేలం

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో ఈ నెల 24న పాత వస్తువులను వేలంపాట వేస్తున్నట్లు కమాండెంట్ పి.వెంకటరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాడిన పాత వస్తువులు ఇనుము, ప్లాస్టిక్, అల్యూమినియం, ఫైబర్, టైర్లు, మోటారు వెహికల్స్‌కు సంబంధించిన స్పేర్‌పార్టు, ఆయిల్‌లను వేలం వేయటం జరుగుతుందని తెలిపారు.

అసైన్డ్ భూమి సాగుదారులకు పట్టాలు

తల్లాడ: మండలంలోని పినపాక గ్రామంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అసైన్డ్ పట్టాలివ్వాలని నిర్ణయించినట్లు తల్లాడ తహసీల్దార్ వి.రవికుమార్ తెలిపారు. సోమవారం తల్లాడ తహసీల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే నంబర్ 489, 490, 525లోని 58 మంది రైతులకు సంబంధించిన విస్తీర్ణం 19 ఎకరాలు భూములను గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న అర్హులైన వారికి పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వివరించారు. ఇట్టి విషయంలో ఏమైనా అభ్యంతరాలుంటే ఏడు రోజుల్లోగా తహసీల్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీటీ వనజ, ఆర్ఐలు రాధిక, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల కులస్తులకు వైరా టికెట్ ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న మూకర ప్రసాద్

వైరా: వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఎరుకల కులానికి కేటాయించాలని ఎరుకల కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మూకర ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం వైరాలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎనిమిది లక్షల జనాభా కలిగి ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎరుకల కులానికి ఒక టికెట్ కేటాయించాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తరుపున దరఖాస్తు చేయడం జరిగిందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైరా అసెంబ్లీ అభ్యర్థిగా పాలకుర్తి నాగేశ్వరరావుకు టికెట్ కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం బాధ్యులు దుగ్గిరాల సామేలు, ఎలీషా, బాలస్వామి, వాసు, వసంత సుధాకర్, మొగిలి నాగేశ్వరరా వు, మూకర ప్రకాశం, జాకోబు, నవీన్, లాలయ్య, వెంకట్రాములు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా సండ్ర వెంకటవీరయ్య ఎంపిక కావడంతో మండలంలోని నారాయణపురంలో వెలసిన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, దేశిరెడ్డి రంగారెడ్డి, తుంబూరు కృష్ణారెడ్డి, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి తహసీల్దార్‌గా సుధీర్


గుర్రం సుధీర్

పెనుబల్లి : పెనుబల్లి మండల తహసీల్దార్‌గా గుర్రం సుధీర్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ రాజేంద్రకుమార్‌ను ఖమ్మం కలెక్టరేట్‌కు ఆటాచ్‌మెంట్ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు


పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే వెంకటవీరయ్య

సత్తుపల్లి: మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన 150 కుటుంబాలు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో సోమవారం సత్తుపల్లి క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కమల్‌రాజ్


మంత్రి పువ్వాడతో కమల్‌రాజ్, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్: జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సోమవారం రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ అభ్యర్థుల జాబితాలో మధిర నియోజకవర్గం నుంచి కమల్‌రాజ్ పేరు వెల్లడించిన నేపథ్యాన ఆయన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

సేవలు ఎలా అందుతున్నాయి?


వైద్యాధికారితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

బోనకల్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ, మాతా శిశుసంరక్షణా అధికారి బెజవాడ సైదులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు, ఓపీ వివరాలపై ఆరా తీశారు. కాగా, ఓపీ ఎక్కువగా వస్తుండడం, రాత్రి సమయాల్లోనూ విధులు నిర్వర్తించాల్సి వస్తుండడంతో డ్యూటీ డాక్టర్, స్టాఫ్ నర్స్‌ను కేటాయించగా కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, సీహెచ్ఓ శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

'పాత పెన్షన్'ను అమలు చేయాలి


కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న రైల్వే కార్మికులు

కారేపల్లి: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ సెక్రటరీ పి.రవీందర్, డోర్నకల్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ భూక్యా బాలాజీ లు అన్నారు. సోమవారం రైల్వే కార్మికులు వారి సమస్యలపై కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓపీఎస్‌కు ఏ పార్టీ మద్దతు ఇస్తుందో.. రానున్న రోజుల్లో ఆ పార్టీలకే ఓటు వేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకుడు నల్లమాద రమేష్, భిక్షపతి, బి.రమేష్, పరిటాల మధు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి అసెంబ్లీ సీటుకు దరఖాస్తు


దరఖాస్తు అందజేస్తున్న సర్పంచ్ పద్మ, రవికుమార్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్‌ను తనకు కేటాయించాలని ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెంపుల సర్పంచ్ చింతమళ్ల పద్మ మహిళా కోటాలో దరఖాస్తు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం తన దరఖాస్తును అందించారు. సత్తుపల్లి ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానానికి పార్టీ నిర్ధేశించిన రూ.25 వేల డీడీతో పాటు తన దరఖాస్తును పీసీసీ ఎన్నికల పరిశీలకులకు అందించారు. కాగా, ఆమె భర్త, మాజీ సర్పంచ్ చింతమళ్ల రవికుమార్ కూడా తన దరఖాస్తును ఎస్సీ రిజర్వ్‌డ్ సాధారణ కోటాలో సమర్పించారు. గతంలో సర్పంచ్‌గా సేవలందించడంతోపాటు జెడ్పీటీసీగా పోటీ చేసి.. పార్టీకి సేవలందిస్తున్న తనకు టికెట్ కేటాయించాలని కోరారు. తామిరువురిలో ఎవరికి సీటు కేటాయించినా పార్టీ తరుపున పోటీ చేసి సత్తుపల్లిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు

సత్తుపల్లి నియోజకవర్గంలో..

వెంకటవీరయ్యకు టికెట్ కేటాయింపుపై..


సత్తుపల్లిటౌన్ : సంబురాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


కల్లూరు: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సత్తుపల్లిటౌన్/ తల్లాడ/ పెనుబల్లి/ కల్లూరు రూరల్/ కల్లూరు : సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు మళ్లీ బీఆర్‌ఎస్ టికెట్ కేటాయింపుపై బీఆర్‌ఎస్ శ్రేణులు హర్షం వక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ ఆధ్వర్యంలో.. తల్లాడ రింగ్‌రోడ్డు సెంటర్లో.. పెనుబల్లిలోని వియంబంజర్ రింగ్ సెంటర్‌లో, కల్లూరులో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం వెంకటవీరయ్య ఆధ్వర్యంలో నూటికి నూరు శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కొత్తూరు ఉమా, వనమా వాసు, మధు, అంకమరాజు, ఖాండ్‌పాషా, అనీల్, బాలాజీరెడ్డి, మధు, ఆనందరావు, కృష్ణయ్య, ప్రకాశరావు, రామకృష్ణ, ప్రవీణ్, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దిరిశాల ప్రమీల, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, దిరిశాల దాసురావు, జీవీఆర్, కల్లూరులో.. జెడ్పీటీసీ అజయ్‌కుమార్, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రామారావు, నాయకులు ప్రసాద్, రామకృష్ణ, వెంకటరత్నం, జాని, కిరణ్‌కుమార్, అంజి, జమలయ్య, సందీప్, కాంతారావు, మండల బీఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు లగడపాటి శ్రీను, సర్పంచ్ తేజావత్ తావు, రాయపూడి మల్లయ్య, టి.తాతారావు, మల్లెల సతీష్, ఎలమర్తి శ్రీను, ప్రకాష్, మల్లెల సతీష్, మరకాల వెంకీ, బజ్జూరి గోపి నరకుల్ల రాధా కృష్ణ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైరా నియోజకవర్గంలో..

మదన్‌లాల్‌కు టికెట్ కేటాయింపుపై..


వైరా: బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకుంటున్న మదన్‌లాల్ అభిమానులు

వైరా/కొణిజర్ల/కారేపల్లి: బీఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌కు టికెట్ కేటాయింపుపై ఆయన అభిమానులు వైరా, కొణిజర్ల, కారేపల్లి మండలాల్లో సోమవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పాముల వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి వెంకటయ్య, జడ మల్లేష్, కిలారు కిరణ్, మీటునాయక్, దాదె పుల్లయ్య, చల్లా నరసింహారావు, రాందాస్, బాషా, నాగేశ్వరరావు, వెంకయ్య, శ్రీను, కారేపల్లిలో.. జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, గౌసుద్దీన్, మురళీ, వికాస్, నాగరాజు, కదారి వెంకట్, చందూనాయక్, సుజాత, పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గంలో..

కమల్‌రాజ్‌కు టికెట్ కేటాయింపుపై..


పార్టీ శ్రేణులతో లింగాల కమల్‌రాజ్

బోనకల్/చింతకాని: మధిర అసెంబ్లీ టికెట్ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌కు కేటాయించడంపై బీఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీనివాసరావు, 5 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, వేమూరి ప్రసాదు, బానోత్ కొండ, తమ్మారపు బ్రహ్మయ్య, శ్రీను, జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య పాల్గొన్నారు.